


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం


www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య    బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

నల్లగొండ  హైదరాబాద్  రంగారెడ్డి | epaper.arjunsaamaachaaram.com | గురువారం 25, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 176 | పేజీలు : 8 , వెల.2.00



# ఇరాన్‌కు రండి..

2 లో..

## ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారుజులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

### నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం
### పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
### బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం
### సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
### జూమ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక





హైదరాబాద్, అర్జున్ సమాచారవమ్ ప్రతినిధి

**ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది.**

ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు.



# నాలుగు నెలల కనిష్ఠానికి చమురు ధరలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు దిగొస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి పడిపోయింది. అమెరికా డాలర్ విలువతో పాటు చమురు ఉత్పత్తి, రవాణా పెరుగుతున్న నేపథ్యంలో చమురు గిరాకీ తగ్గింది. దీంతో ధరలు పతనమవుతున్నాయి.

### రేవంత్‌రెడ్డి రెగ్యులర్

# సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వార్త 2లో

2



# ఐటి కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్..

రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది.

### తుంగభద్ర జలాల్లో తెలంగాణ

# హక్కులను తాకట్టు పెట్టే కుట్రలు వెంటనే విరమించాలి



వార్త 2లో

తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి. కృష్ణా, గోదావరి జలాల్లో లక్షల మారాయి.

2



# కుప్పకూలిన వేర్‌హౌస్..

పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతా లోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నాం

2



డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశాముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

# ఇరాన్‌పై అమెరికా యుద్ధం..సెనేట్ కీలక తీర్మానం

హైదరాబాద్:

ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యను నిలిపివేయాలని కోరుతూ అమెరికా సెనేట్ కీలక తీర్మానాన్ని ఆమోదిచింది. ఈ తీర్మానం 50-48 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా సైనిక చర్యలు చేపట్టకుండా నియంత్రించడమే ఈ తీర్మానం ప్రధాన ఉద్దేశంగా పేర్కొనబడింది. ఈ నెల ప్రారంభంలో యుఎస్ ప్రతినిధుల సభ ఆమోదించిన యుద్ధ అధికారాల తీర్మానానికి తాజాగా సెనేట్ కూడా మద్దతు తెలిపింది. ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు సెనేటర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. ఒక డెమోక్రాట్ సభ్యుడు మినహా మిగిలిన వారంతా తీర్మానానికి మద్దతు తెలిపారు. మరో ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. యుద్ధ క్షేత్రం నుండి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడిని ఆదేశిస్తూ కాంగ్రెస్ ఉభయ సభలు ఒక తీర్మానాన్ని ఆమోదించడం ఇదే మొదటిసారి.



అర్జున్ సమాచారమ్

# ఇరాన్‌కు రండి..

## ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారుజులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరపున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

# నాలుగు నెలల కనిష్ఠానికి చమురు ధరలు

అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు దిగొస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి పడిపోయింది. అమెరికా డాలర్ విలువతో పాటు చమురు ఉత్పత్తి, రవాణా పెరుగుతున్న నేపథ్యంలో చమురు గిరాకీ తగ్గింది. దీంతో ధరలు పతనమవుతున్నాయి.

### పెట్రో ధరలు తగ్గుతాయా?

ఇదిలా ఉండగా.. అంతర్జాతీయ మార్కెట్‌లో బుధవారం ముడి చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడ్ (దీతీవత్ జతీబఎవ రాఅశ్రీ) బ్యారెల్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి తగ్గి ఇవాళ 72.24 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు మొదలవడం, ఇరాన్ చమురుకు అమెరికా ఆంక్షల మినహాయింపుల వంటి కారణాలతో మార్కెట్‌లో చమురు లభ్యత పెరిగింది. దీంతో వీటి ధరలు దిగొస్తున్నాయి. ఫలితంగా భారత్‌పై దిగుమతుల భారం తగ్గుతోంది. మరోవైపు, రూపాయి విలువ పుంజుకోవడంతో పాటు ద్రవ్యోల్బణ భయాలు వీడే అవకాశం కనిపిస్తోంది. అయితే, ఈ పరిణామాలతో సామాన్య వినియోగదారులకు తక్షణ ఊరట ఎంతవరకూ లభించే అవకాశం ఉందనేది చూడాలి.

### కంపెనీలు ప్రజలను దోచుకుంటున్నాయి.. ట్రంప్ ఫైర్

ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నప్పటికీ, పెట్రోల్ బంకుల వద్ద విక్రయించే ధరలను పెద్ద పెద్ద చమురు కంపెనీలు ఆ స్థాయికి తగ్గించడం లేదని ట్రంప్ మండిపడ్డారు. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ముడి చమురు ధరలు ఇంత వేగంగా పడిపోతున్నా చమురు కంపెనీలు మాత్రం రిటైల్ ధరలను తగ్గించడం లేదు. మరో మాటలో చెప్పాలంటే, వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తూ వారిని నిలువునా దోచుకుంటున్నారు. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించాలని నేను అమెరికా న్యాయ శాఖను (ఙూజీ) ఆదేశించాను. ప్రస్తుతం మార్కెట్‌లో కనిపిస్తున్న దానికంటే పెట్రోల్ ధరలు చాలా వేగంగా తగ్గాల్సిందే' అని ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరించారు.

# కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్.. శిథిలాల కింద డజన్ల కొద్దీ వర్కర్లు..

కోల్‌కతా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతాలోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు చెబుతున్న వివరాల మేరకు.. తరతలలో వేర్‌హౌస్ నిర్మాణం జరుగుతోంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి వేర్‌హౌస్ కుప్పకూలిపోయింది. వర్కర్లు అందరూ శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇది గమనించిన స్థానిక జనం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది, సైనికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 7 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గ్యాస్ కట్టర్ల సాయంతో వేర్‌హౌస్ బీమ్‌లను కట్ చేసి మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు

ఖమ్మం జిల్లా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్‌ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్‌ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## గత బీఆర్‌ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు

## ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

## ఆ నలుగురివి మాయమాటలు.. ప్రజలు నమ్మొద్దు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు.



ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లునిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

### రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలం: తుమ్మల

రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలు వెంటనే విరమించాలి: హరీశ్ రావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసింది'.'అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారు'.'పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసం? కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కర్ణాటక నుంచి ఎన్‌వోసీ (చీూజ) తెస్తున్నాం అనే సాకు చెప్పి, తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారా? తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి (2 ుఓీజ), చిక్కాలపర్వి (2.5 ుఓీజ), చిక్కాలమంచి (5 ుఓీజ) బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?''రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? లేక తెలిసే ఇదంతా చేస్తున్నారా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే



మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదు?''సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదు? దీని వెనుక ఉన్న లోపాయికారి ఒప్పందాలు ఏమిటి?'

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నాం

## ఎంపీ రఘునందన్ రావు

సిద్దిపేట, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశాముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలను ఎండలో ఉంచడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. డీ విటమిన్ కోసం ఒక ట్యాబ్‌లెట్ వేస్తున్నారు కానీ ఎండలో మాత్రం ఉంచట్లేదని తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

### యోగా చేయడం అలవాటు చేసుకోవాలి..

యోగా చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు యోగా నేర్పించాలని సూచించారు. ఒలింపిక్స్ క్రీడలను తాము చిన్నపుడు చూసేదని.. ఇండియాకి ఎన్ని కప్పులు వచ్చాయో అని తెలుసుకునే వాళ్లమని అన్నారు. ఎప్పుడు కూడా చైనా ఒలింపిక్స్‌లో మొదటగా వచ్చేదని.. మనం మాత్రం కింది స్థానంలో ఉండే వాళ్లమని వెల్లడించారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.


### క్రీడలు అలవాటు చేయాలి..

తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా మన దేశానికి కావాల్సింది భగవద్గీత పుస్తకాలు కాదని.. క్రీడా మైదానాలు కావాలని అన్నారు. మన దేశంలో ఉన్నా క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటకు ఇంత పెద్ద గ్రౌండ్ ఉండటం చాలా అదృష్టమని.. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# ఐటి కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు. ఐదు ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా



అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.

అరుణ్ సమాచారమ్

## 11వేల మంది ఉద్యోగులకు లబ్ధి

### సీపీఎస్ అసోసియేషన్ హర్షం

**అమరావతి**

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏపీ సచివాలయ సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ స్వాగతించింది. జ.వోనెం.57 అమలుపై సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కేబినెట్ నిర్ణయంతో రాష్ట్రంలోని 11 వేల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. వెటరన్, ఫ్యామిలీ అఖా కంట్రిబ్యూషన్‌పై స్పష్టతనిచ్చిన సర్కార్.. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించింది. ఉద్యోగుల గ్రాడ్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు నిర్ణయం తీసుకుంది. దీంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అఖా అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అఖా అసోసియేషన్ పేర్కొంది. ఏపీ కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఏపీఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మెమో 57 ప్రకారం 11 వేలమంది ఉద్యోగులకు మేలు జరిగిందన్నారు. ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవి విరమణ వయసును 60 నుంచి 62కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ నిర్ణయంతో ఈరోజు ఉద్యోగుల కల నెరవేరిందన్నారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ అంశాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించాలని విద్యాసాగర్ కోరారు.

## వైకాపా కుల,కుట్ర రాజకీయాలు తిప్ప కొట్టాలి

### ప్రతి అంశంపైనా అవగాహన పెంచుకోవాలి

### మంత్రులకు చంద్రబాబు సూచన

**అమరావతి,**

కేబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌ను వైసీపీ వెనకేసుకొస్తూ రాజకీయం చేస్తోందన్నారు. వైసీపీ నేతలు కుల మీటింగ్‌లు పెడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రల్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కర్నూలులో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ప్రస్తావించిన సీఎం, గ్రామస్థులే బహిష్కరించిన వ్యక్తులకు వైసీపీ మద్దతుగా నిలవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అనవసర వివాదాల్లోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి సందర్భాల్లో కూటమి ఐక్యతను చాటే విధంగా మంత్రులంతా స్పందించాలని సూచించారు. ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి మంత్రి అన్ని శాఖలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సీఎం కీలక ప్రకటనలు చేశారు. జొన్నగిరి గ్రామాన్ని 'స్వర్ణ గ్రామం'గా నామకరణం చేయాలని ప్రతిపాదించారు. అలాగే జూలై 3న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కులాల మధ్య చిచ్చుపెట్టే ఆ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని మంత్రులకు ఆయన సూచించారు. మంత్రులు అన్ని శాఖలపైనా అవగాహన పెంచుకోవాలి. తన శాఖ పరిధి కాదని కూర్చోకుండా ప్రతి అంశంపై స్పందించాలి. డీఎస్సీ, వివిధ అంశాలపై వైకాపా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ వ్యవహారంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని అతడి కుటుంబసభ్యులు నమ్మారని మంత్రులు అన్నారు. ఈ అంశంలో వైకాపా రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

## వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా

### ప్రభుత్వం జీవో విడుదల..చేతల ప్రభుత్వం అన్న లోకేశ్



**అమరావతి,**

వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా ఇస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. తమది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూశా. నాటి పాదయాత్ర సమయంలో తమ కులవృత్తిని కొనసాగించేందుకు క్వారీలు కేటాయించాలని వడ్డెర సోదరులు నన్ను కలిశారు. ఆనాడు నేను ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 33 శాతం వాటాను వడ్డెరలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది' అని అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపైట్ల వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జంటహత్యల కేసులో విస్తుపోయే విషయాలు

**మెదక్,**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సురారం గ్రామంలో తీవ్ర కలకలం రేపిన జంట హత్యల కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో ప్రాణ స్నేహితులైన శ్రీధర్, ప్రభు (ప్రభాకర్) మధ్య ఉన్న చిన్నపాటి ఆర్థిక వివాదం, ఆపై కుటుంబ గొడవలే ఈ దారుణ హత్యలకు దారితీశాయి. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. శ్రీధర్, ప్రభు గతంలో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ప్రభు బంధువుల నుంచి శ్రీధర్ ఒక ఆటోను ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాడు. అయితే, రెండు నెలల ఈఎంఐ బకాయిల విషయంలో వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఈ క్రమంలోనే గతంలో ప్రభు.. శ్రీధర్‌పై హత్యాయత్నానికి కూడా పాల్పడగా, అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# ఏపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

### 80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్

### వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులకు పెద్దపీట

### పరిశ్రమలు, ఐటీ,పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లకు ప్రాధాన్యం

### రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన

### ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన

### జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయం

### అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు

**అమరావతి,**

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక



ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు, బయోగ్యాస్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి, రెండో దశ కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 30 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర కేబినెట్ శుభవార్త చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్ల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, మెమో-57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# 60 ఏళ్ల ప్రయాణంలో శివసేన అంతర్థాన దశ

### ఉద్ధవ్ స్వయంకృతంతో పార్టీకి ముప్పు

### తండ్రి ఆశయాలు కాపాడడంలో పూర్తిగా విఫలం

**ముంబై,**

మహారాష్ట్రలో బలంగా నిలిచిన శివసేన కథ ఇంక కంచికేనా అన్న చర్చ సాగుతోంది. బాణంలా దూసుకుని వచ్చిన బాల్ థాక్రే స్థాపించిన 'శివసేన' సరిగ్గా 60 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం అవుతున్న వేళ..అంతర్థానానికి దగ్గరవుతోంది. యాదృచ్ఛికమే అయినా 60 వసంతాల పార్టీ ఇలా కావడం స్వయంకృతమే. 1966 జూన్ 19న ముంబైలోని చారిత్రాత్మక శివాజీ పార్క్‌లో బాల్ థాక్రే కొబ్బరికాయ కొట్టి ఈ పార్టీని ప్రారంభించారు. నాడు కొద్దిమంది మద్దతుదారులు, వేలాది మంది 'మరాఠీ మానుస్' సాక్షిగా పురుడుపోసుకున్న ఈ ప్రాంతీయ మహావృక్షం.. రెక్కలు విరిగాయి. నేలకొరగడానికి సిద్ధంగా ఉంది. విచిత్రమేమిటంటే.. బాల్ థాక్రే స్థాపించిన అసలైన 'శివసేన' పేరు, దాని సాంప్రదాయక 'విల్లు-బాణం' గుర్తు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే వశమయ్యాయి. మరోవైపు ఉద్ధవ్ థాక్రే వద్ద తండ్రి పెట్టిన పార్టీ పేరు కానీ, గుర్తు కానీ మిగల్లేదు. వారి పార్టీ ఇప్పుడు 'శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే)'గా రూపాంతరం చెంది, 'మశాల్' (దివిటీ) గుర్తుతో మనుగడ సాగిస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ దివిటీ సైతం దాదాపు ఆరిపోయే స్థితికి చేరుకుంది. శివసేనను స్థాపించినప్పుడు బాల్ థాక్రే రెండు ప్రధాన ఆశయాలను నిర్దేశిరచుకున్నారు. ఒకటి 'మరాఠీ అస్తిత్వం', రెండోది 'హిందుత్వ సిద్ధాంతం'. కానీ నేడు ఉద్ధవ్ థాక్రే తన తండ్రి నుంచి వచ్చిన ఈ రెండు రాజకీయ వారసత్వాలను కాపాడుకోవడానికి తీవ్రంగా పోరాడాల్సి వస్తోంది. బాల్ థాక్రే హయాంలో శివసేన సాధించిన శిఖరాగ్రాల నుంచి ఉద్ధవ్ హయాంలో ఎదుర్కొంటున్న జీవన్మరణ పరిస్థితి వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. 1992 జూలై 18న శివసేనలో జరిగిన ఘటన సంచనలంగా మారింది. బాల్ థాక్రే పార్టీని ఒక సొంత ఆస్తిలా చూస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో కలత చెందిన బాల్ థాక్రే, పార్టీ ముఖపత్రం 'సామ్నా'లో ఒక వ్యాసం రాస్తూ.. తాను శివసేన నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఈ వార్తతో మహారాష్ట్రవ్యాప్తంగా ఉన్న శివసైనికుల్లో తీవ్ర కలకలం రేగింది. ముంబైలోని శివసేన ప్రధాన కార్యాలయం వెలుపల లక్షలాది మంది సైనికులు తరలివచ్చి.. 'బాలాసాహెబ్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని కన్నీటితో వేడుకున్నారు. శివసైనికులకు తనపై ఉన్న ఆ అచంచలమైన ప్రేమాభిమానాలను చూసి బాల్ థాక్రే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోక తప్పలేదు. బాల్ థాక్రే బతికున్నంత కాలం మహారాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు వారి నివాసమైన 'మాతోశ్రీ' మాత్రమే. శివసేన అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. ముంబై నగర రిమోట్ కంట్రోల్ బాలాసాహెబ్ చేతుల్లోనే ఉండేది. 'మాతోశ్రీ' నుంచి చిన్న సంకేతం వస్తే చాలు.. ముంబై స్థంభించిపోయేది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్వయంగా ముంబై పోలీసులు సైతం శివసేన ప్రముఖుడిని అభ్యర్థించాల్సిన పరిస్థితి ఉండేది. కోవిడ్ లాక్‌డౌన్ కంటే ముందే.. ముంబై లోకల్ రైళ్లకు బ్రేక్ వేయగల ఏకైక శక్తి బాల్ థాక్రేకే ఉండేదని ఇప్పటికీ ముంబై ప్రజలు చెప్పుకుంటారు. కానీ, నేడు బాల్ థాక్రే శతాబ్ది జయంతి ఉత్సవాల వేళ, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని పార్టీ రెండోసారి ఘోరమైన చీలికను ఎదుర్కొంటోంది. ఆయన కుడిభుజం లాంటి సంజయ్ రౌత్ కేవలం ప్రత్యర్థులపై వీధి రౌడీల తరహాలో విమర్శలు చేయడానికే పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాల్ థాక్రేకు, ఉద్ధవ్ థాక్రేకు రాజకీయ వ్యూహాల్లోనూ, వ్యక్తిత్వంలోనూ నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. బాల్ థాక్రే తన జీవితంలో ఎన్నడూ అధికార పీఠాన్ని ఆశించలేదు. ఆయన ఎప్పుడూ 'కింగ్' అవ్వాలని అనుకోలేదు, 'కింగ్‌మేకర్' గానే ఉండటానికి ఇష్టపడ్డారు. శివసైనికులు బాలాసాహెబ్ కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడ్డారంటే.. ఆయన దశాబ్దాల పాటు క్షేత్రస్థాయిలో చేసిన పోరాటమే దానికి కారణం. 2003 నుంచి పార్టీలో ఉద్ధవ్ జోక్యం పెరిగిన తర్వాత, శివసేన ఏకంగా నాలుగు సార్లు పెద్ద తిరుగుబాట్లను చవిచూసింది. ఉద్ధవ్‌పై తిరుగుబాటు చేసిన ప్రతి ఒక్కరి వాదన ఒక్కటే.. ఆయనలో బాల్ థాక్రే లక్షణాలు ఏమాత్రం లేవని, అయినా సరే అందరూ తనను బాలాసాహెబ్‌లాగే గౌరవించాలని ఉద్ధవ్ ఆశిస్తారని అసమ్మతి నేతలు ఆరోపిస్తుంటారు. బీజేపీతో కలిసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత, ఉద్ధవ్ థాక్రే అనూహ్యంగా ప్లేట్ ఫిరాయించి కాంగ్రెస్, ఎన్సీపీలతో చేతులు కలిపి స్వయంగా ముఖ్యమంత్రి అయ్యారు. అంతేకాకుండా తన సొంత మంత్రివర్గంలో కొడుకు ఆదిత్య థాక్రేకు మంత్రి పదవి కట్టబెట్టారు. ఉద్ధవ్ నిర్ణయాలపై ఆయన భార్య రష్మి థాక్రే, కుమారుడు ఆదిత్య థాక్రే, సంజయ్ రౌత్‌లతో కూడిన ఒక ప్రత్యేక కోటరీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఇది బాలాసాహెబ్ ఇమేజ్ ముందు ఉద్ధవ్‌ను బలహీనంగా మార్చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. బాల్ థాక్రే బతికుండగానే జరిగిన మొదటి తిరుగుబాటు ఇది. భుజబల్ ఆ తర్వాత కాంగ్రెస్, ఎన్సీపీల ద్వారా రాజకీయాల్లో కొనసాగారు. విచిత్ర మేమిటంటే, ఆ తర్వాత కాలంలో అదే భుజబల్‌ను ఉద్ధవ్ తన మంత్రివర్గంలో చేర్చుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఏక్‌నాథ్ షిండేతో మొత్తం శివసేన రూపం మారిపోయింది. అసపలు శివసేనకు షిండే నాయకుడయ్యారు. ఇటీవల ఆరుగురు ఎంపీలు కూడా వెళ్లిపోవడంతో ఉద్ధవ్ శివసేన మరింత బలహీనపడింది.



అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాజేష్

## సంపాదకీయం...

# 1/70 చట్టం ఎవరి కోసం?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79ఏళ్లు గడుస్తున్నా 1950 నుండి ఆదివాసులకు హక్కులు అమలవుతున్నా నేటికీ అగ్గిరాజేస్తున్న అనేక ఆదివాసీ భూమి పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. జల్, జంగల్, జమీన్ నినాదం ఆదివాసీ ప్రాంతాలలో అగ్నిజ్వాల రగులుతూనే ఉంది. ప్రభుత్వ పాలనకు ముందు బ్రిటీష్, నిజాం నవాబులు, అంతకుముందు కాకతీయులు, అలాగే మౌర్యచక్రవర్తుల పాలనలో సైతం ఆదివాసీల మనుగడే ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో వారి నుండి తిరుగుబాటు పోరాటాలు జరిగాయనడానికి చారిత్రక సాక్ష్యాలు లేకపోలేదు. స్వయం పాలనకోసం కాకతీయులతో పోరాడి అసువులు బాసిన సమ్మక్క సారలమ్మ నుండి నిజాం సేనలతో పోరుచేసిన రాంజీ గోండ్, కొమరంభీం వరకు అలాగే మహారాష్ట్ర, చందా, బస్తర్, జార్ఖండ్ వంటి ప్రాంతాల్లో సిద్కాకి బాబురావు, వీర్ నారాయణసింగ్, బిర్సాముండా, మాణిక్ ఫర్డ్, బల్లార్షా వంటి యుగపురుషుల తిరుగుబాటు తమ మనుగడకోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం చివరి శ్వాసవరకు పోరాడి ఉరి తీయబడటం, కాల్చివేతకు గురికావడం అంటే అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో భద్రాచలం నుండి రంపచోడవరం, ఏలూరు దాకా జరిగిన పోరాటాన్ని అణచివేసేందుకు బ్రిటీష్ ప్రభుత్వానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టింది. ఆదిలాబాద్ జిల్లాలో కొమరంభీం పోరాటాన్ని అణచివేసేందుకు నిజాం రాజు, మైసూర్ మహారాజు సైనిక దళాల సహాయం తీసుకోవడం జరిగింది అంటే ఆదివాసీ పోరాటాలపై ఆనాటి సామంత రాజుల నియంత్రణ, అణచివేతలు ఆనాటి నుంచి ఆదివాసులపై కొనసాగుతూనే ఉన్నాయి. షెడ్యూల్డ్ ఏరియాలో వలస గిరిజనేతరులు బినామీల పేర్లతో ఆదివాసుల భూములను చట్ట విరుద్ధంగా విక్రయిస్తూ.. ఆదివాసుల హక్కులకే భంగం కలిగిస్తున్నారు. ఆకృత్యాలపై ప్రభుత్వం, పాలకులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు పట్టించుకునే నాథుడే కరువైయుండని ఆదివాసీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1/70 చట్టం నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుడు మరొక గిరిజనేతరుని వద్ద భూమి కొనుగోలు చేస్తే ఆ భూమిపై కొనుగోలుదారుడు, అమ్మకందారుడు ఇద్దరూ ఆ భూమిపై హక్కులు కోల్పోతారని1993లో రాష్ట్ర హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. నాడు చోటుచేసుకున్న వాస్తవ పరిస్థితులు అంటే 1960 దశకంలో నక్సల్స్ నేతృత్వంలో జరిగిన పీడిత ప్రజల శ్రీకాకుళ గిరిజన తిరుగుబాటు వంటి పోరాటాల దాకా రాష్ట్రంలో గిరిజనుల యోగక్షేమాలు కనుక్కున్న వాళ్లు అతితక్కువలో తక్కువే. ఆ తర్వాత మాత్రం ఆదివాసుల మంచిచెడుల గురించి చర్చించడం, కొత్త చట్టాలు, కొత్త సంస్థలు వచ్చాయి. అందులో ఒకటి రెగ్యులేషన్ 1 ఆఫ్ 1970, ఇది 1959 నాటి చట్టాన్ని సవరించి రెండు బలమైన మార్పులను ప్రవేశపెట్టింది. 1). ఇక మీదట షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనుల నుండి గిరిజనేతరులకు జరిగే భూబదలాయింపులే కాదు, గిరిజనేతరుల నుండి గిరిజనేతరులకు జరిగే భూబదలాయింపులు కూడా చెల్లవు. 2). షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి కలిగి ఉన్న గిరిజనేతరులు ఆ భూమిని తాము అక్రమంగా సంపాదించుకోలేదని తామే రుజువు చేసుకోవాలి. అంతవరకు అది గిరిజనుల భూమిగా భావించబడుతుంది. ✓ (బర్డెన్ ఆఫ్ ప్రూఫ్) గిరిజనేతరుల మీదనే ఉన్నదనేది తేటతెల్లం. దీని ఫలితంగా గిరిజనుల నుండి ఫిర్యాదు లేకుండానే సంబంధిత ప్రభుత్వ అధికారి షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి ఉన్న గిరిజనేతరులందరికీ నోటీస్ జారీ చేయవచ్చును.

# ఆరు నూరైనా కె.సి. ఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

### బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ భవిష్యత్తుకు కీలకం.


### మంత్రి ప్రక్రియను నాయకులు,కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని,

సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా సింగిరెడి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి మెట్టు.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని బూత్ లెవెల్ ఏజెంట్లకు మంత్రి ప్రక్రియను సోదాహరణంగా వివరించారు.మంత్రి కార్యక్రమం 3నెలల పాటు జరగనుందని మొదటి నెల చాలా ప్రాముఖ్యమైనది కాబట్టి పార్టీ ఏజెంట్లతో పాటు నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు. ఓటర్ల సవరణ కార్యక్రమంతో పాటు ఎక్కడిక్కడ ప్రజా సమస్యలు గుర్తించి పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆరు నూరైనా ఈసారి కె.సి.ఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలన్న బలమైన కోరిక ప్రజలలో బలంగా ఉందని ప్రజల ఆకాంక్ష మేరకు నాయకులు,కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నూరైనా మళ్ళీ కె.సి.ఆర్ కావడం తథ్యం. కె.సి.ఆర్ ని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషిచేద్దాం.ఓటర్ల జాబితా సవరణలో నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.సరిహద్దు రాష్ట్రాల పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించడానికి వచ్చింది.మంత్రి ని బూచిగా చూపెట్టి ఓట్లు తొలిగించే ప్రమాదం.బూతు లెవల్ ఏజెంట్లు పార్టీకి కీలకం. నాయకులు కూడా తప్పనిసరిగా సర్ ప్రక్రియలో పాల్గొనాలి. బూతు లెవల్ ఏజెంట్లకు పార్టీలో ప్రాధాన్యం.316 బూతులను నాయకులు నాతో పాటు పర్యవేక్షించాలి.సర్ ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకోవాలి. మన బి.ఎల్.ఏలు చట్టబద్ధమైన బాధ్యులు. మన బి.ఎల్.ఏలు ఓటర్ల సవరణతో పాటు ప్రజా సమస్యలు గుర్తించాలి.ప్రజలకు సంబంధించిన మొత్తం సమాచారం మన పార్టీకి అందుబాటులో ఉండాలి. డిజిలైటేషన్ వల్ల ఒక్క ఓటు మాత్రమే హక్కుగా ఉంటుంది.మెట్టు.శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో ఉన్నారు.ఇప్పటికీ,ఇప్పుడు ఎన్నికలు పెడితే 14నియోజకవర్గాలు గెలుస్తాం. రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర కె.సి.ఆర్ ది లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి గారిది.ఏ నోట విన్నా కె.సి.ఆర్ రావాలి అంటున్నారు.మాజీ మంత్రి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.బూతు లెవల్ ఏజెంట్లు బి.ఆర్.ఎస్ సైనికులుగా పనిచేయాలి. అర్హుల ఓట్లు కాపాడాలి,అనర్హుల ఓట్లు తొలగించడం బి.ఎల్. ఏల కర్తవ్యం. మన పార్టీ ఓటర్లను విధిగా కాపాడుకోవాలి.బీహార్ లో 50లక్షల ఓట్లు తొలగించారు,కలకత్తాలో 70లక్షల ఓట్లు తొలగించారు.తెలంగాణలో కూడా ఓట్లు తొలిగించే ప్రమాదం ఉంది.ధనికులకైనా, పేదలకైనా ఓటు వజ్రాయుధం. ఓటర్ల సవరణలో ప్రతిపక్ష పార్టీల పాత్ర హక్కును కల్పించింది బి.ఆర్.ఎస్ పార్టీ.ఓటర్ల నమోదు ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించాలి.జులై 31నుండి ఆగస్టు 30వరకు అభ్యంతరాల స్వీకరణ. ఆగస్టు30నుండి సెప్టెంబర్ 25వరకు విచారణ.అక్టోబర్ నెలలో ఓటర్ల తుది జాబితా. వనపర్తి అభివృద్ధి చెందాలంటే మళ్ళీ గౌరవ నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశములో గట్టు యాదవ్ ,బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి నందిమల్ల.అశోక్,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,కర్రెస్వామి,వనం.రాములు,దిలీప్ రెడ్డి, కె.మాణిక్యం, బి.బాలరాజు,వేణు యాదవ్, రాళ్ళ.కృష్ణయ్య,శివ రామ్ రెడ్డి, వెంకట్ స్వామి, గంధం.పరంజ్యోతి, ఆవుల. రమేష్ పెద్దింటి. వెంకటేష్, రాజశేఖర్,ఎద్దుల. సాయికుమార్,వెంకట్ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్,మతీన్,సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్, వడ్డే.రమేష్, మహేశ్వర్ రెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట





# సౌత్‌కొరియాపై మెక్సికో గ్రాండ్ విక్టరీ

2026 ఫిఫా ప్రపంచకప్?లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్ ఏ లో భాగంగా తాజాగా గ్వాడలజారాలో స్టేడియంలో దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్?లో మెక్సికో 1-0 తేడాతో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికో జట్టులో హీరోగా నిలిచాడు. తాజా విజయంతో ఈ ఫిఫా వరల్డ్?కప్?లో రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. ఈ వరల్డ్?కప్?లో అత్యుత్తమ జట్లైన మెక్సికో-దక్షిణ కొరియా మ్యాచ్? అనుకున్నట్లే హోరాహోరీగా సాగింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని మెక్సికోనే ఎక్కువగా నియంత్రించింది. ప్రత్యర్థిపై దాడి చేయడానికి ప్రయత్నించింది.

# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!?

ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్గానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో జాయిన్ అయ్యాడు. “బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు” అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.




# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. ‘ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 ‘ఈవెంట్ టెక్నికల్ కమిటీ’ భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది.ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.’ అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది.శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిథ్యం వహిస్తుంది.



# రేవంత్‌రెడ్డి చేసే ప్రతి కుట్రలో శ్రీధర్ బాబు బాగస్వాముడే...

- దుద్దిళ్ల కుటుంబాన్ని ఎదిరించే ధైర్యం పుట్ట మధుకే ఉంది
- కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు ప్రజావంచన పాలన
- రైతులకు మేలు చేస్తున్నడో కీడు చేస్తున్నడో శ్రీధర్ జవాబు చెప్పాలే
- శ్రీధర్‌కు కూడా హిట్లర్ ఆదర్శం కనుకనే రేవంత్‌రెడ్డిని సమర్థించిండు
- ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జి తాటిపర్తి జీవన్ రెడ్డి






**పెద్దపల్లి ప్రతినిధి అర్జున్ సమాచారం మే 24;**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసే ప్రతి కుట్రలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు బాగస్వాముడేనని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్ లో మంథని మాజీ ఎమ్మెల్యే, మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు, సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్స్ ల శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి




, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ,మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి వీర్ల వెంకటేశ్వర్ రావులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించే సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని, దీనిపై పూర్తిగా ప్రజల్లో అవగాహన లేదన్నారు. కేవలం మార్పులు చేర్పులు మాత్రమే అనుకుంటున్నారని, కానీ జూన్ 25 నుంచి జూలై 24వరకు ఎన్యూమెటర్ ఇంటింటికి వస్తారని, ఈ క్రమంలో గతంలో ఓటు కల్గి ఉన్నప్పటికి కూడా ఫాం నిర్ధేసిత సమయంలో సమర్పిస్తేనే ఓటు నమోదు ప్రక్రియ ఆరంభం ఆవుతుందన్నారు. ఫాం నింపివ్వకుంటే ఓటు నమోదు తొలగించే అవకాశం ఉంటుందని, దీనిపై కార్యకర్తలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, ఈ క్రమంలో చేపట్టే జైత్రయాత్ర



విజయడంకా మోగిస్తదో మంథని నియోజకవర్గానికి హారతి ఇవ్వడానికి వస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసినోడు ప్రజాసమస్యలపట్ల నిలదీసిన నాయకుడైన పుట్ట మధు ఓడిపోయిండని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడితే రౌడీలు అని దుష్ప్రచారం చేస్తున్నారని, అలా అయితే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయనోడు మరి అసమర్థుడే కదా అని ఆయన అన్నారు. పుట్ట మధుకు హోదా ఉన్నా లేకపోయిన పాలక పక్షమా ప్రతిపక్షమా అని ఆలోచన చేయకుండా నిరుపేదల పక్షాన నిలబడుతున్నాడని కొనియాడారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అనేక పదవులకు వన్నె తెచ్చాడని, ఈనాడు దుద్దిళ్ల కుటుంబాన్ని ఎదిరించగలిగే స్తాయి పుట్ట మధుదేనన్నారు. ఆనాడు తాను శ్రీపాదరావుతో కలిసి పని చేశానని, ఈనాడు శ్రీధర్‌బాబుతో పని చేశామని, అయితే ఇన్నేళ్లలో రాజకీయ గుర్తింపు ఉన్న కుటుంబాన్ని ఎదిరించాలంటే ఎంతో ధైర్యం కావాలని, ఆ ధైర్యం మధు ఒక్కడికే ఉందని గర్వంగా చెప్పారు. అలాంటి నాయకుడికి కార్యకర్తలు, అభిమానులు అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉంటూ సీఎంకు సలహాదారులుగా ఉన్నారని, రేవంత్ రెడ్డి చేసే ప్రతి దోపిడికి శ్రీధర్‌బాబు బాధ్యుడన్నారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని ప్రజావంచన పాలన అని, యావత్ ప్రజానీకాన్ని మోసం చేయడంలో రేవంత్‌రెడ్డిది ఎంత పాత్ర ఉంటుందో శ్రీధర్‌బాబుది అంతే పాత్ర అని ఆయన దుయ్యబట్టారు. 2014కు ముందు రైతులు ఎలా దగా పడ్డారో ఈనాడు మళ్లీ అదే పరిస్తితి నెలకొందని, రైతులు దగా పడుతుంటే అరికట్టే బాధ్యత శ్రీధర్‌బాబుకు లేదా అని ప్రశ్నించారు. రైతుల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆనాడు కేసీఆర్ రైతుబంధు పేరిటి ఎకరాలకు పది వేలు ఇస్తే తాము పదిహేను వేలు ఇస్తామంటూ రైతులను మోసం చేశారని, ఈనాడు రైతుబందు బంద్ చేసి రైతుల శ్రమదోపిడి చేస్తున్నారని, తరుగు పేరిట ఎకరాకు ఆరు వేల వరకు దోపిడి చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా చదువుకున్న వ్యక్తిగా శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని, అంటే ఆ దోపిడిలో శ్రీధర్‌బాబుకు బాగస్వామ్యం ఉన్నట్లే కదా అని ఆయన అన్నారు. ఇటు రైతులను, అటు ఇసుక దోపిడి చేస్తున్నాడని, దోపిడిని అరికట్టని శ్రీధర్‌బాబుకు కూడా వాటా వస్తుందన్నట్లే కదా అని ఆయన అన్నారు. ఈనాడు రైతులను మరోమారు దగా చేసేలా కేవలం ఏడు రకాల సన్నరకం వరినే పండించాలని, వాటికే బోనస్ ఇస్తామంటున్నారని, కానీ బోనస్ పేరుతో రైతులకు నష్టం చేస్తున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన సన్నరకం ఎకరానికి 20క్వింటాళ్ల దిగుబడి వస్తే రైతులకు వేసుకునే వరి ఎకరాకు 30క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఈ క్రమంలో రైతు ఎకరాకు పది క్వింటాళ్ల పంట నష్టపోయినట్లే కాదా అని, ఈ విషయం తెలిసిన శ్రీధర్‌బాబు ఎందుకు మంత్రి వర్గంలో మాట్లాడటం లేదన్నారు. అంటే శ్రీధర్‌బాబు రైతులకు మేలు చేస్తున్నాడో కీడు చేస్తున్నాడో అర్తం చేసుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా యూరియా బస్తాల కోసం యాప్ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. యాప్ సర్వీస్ ప్రొవైడర్ ఎవరు దానిపై ఎంత భారం పడుతుందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి రైతు కుటుంబాలకు అండగా ఉండేలా రైతుబీమా అమలు చేస్తే ఈనాడు దానిని ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని, ఇందులో కూడా శ్రీధర్‌బాబుకు పాత్ర ఉందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నారని, కోటీశ్వరులు కాదు లక్షాధికారులను చేయమనండని, 30మాసాలు గడుస్తున్నాఏ ఆడబిడ్డకైనా సాయం చేసిండ్లా అని ప్రశ్నించారు. ఆడబిడ్డలను మోసం చేసినోడు పేరుకు రాడని, మానీఫెస్టో రాసి ఆడబిడ్డలను మోసం చేసిన శ్రీధర్‌బాబు పేరుకు రాడని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హైడ్రాను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పుకోచ్చాడని, ఆ అంశాన్ని పత్రికా ముఖంగా సమర్థించిన వ్యక్తి ఒక్క శ్రీధర్‌బాబేనని, ఎందుకంటే ఆ బాటలో శ్రీధర్‌బాబు నడుస్తున్నాడు కాబట్టే రేవంత్‌రెడ్డిని సమర్థించాడని, ఆనాడు హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి, శ్రీధర్‌బాబుకు పడుతుందని ఆయన హెచ్చరించారు.

## ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగాలే...మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

రాబోయే రెండున్నర సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే పార్టీ పరంగా గట్టిగా కృషి చేయాలని, ఇది విశ్రాంతి తీసుకునే సమయం కాదని, కొంత కష్టమైనా, ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ఈనాడు మంత్రి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులతో భయానక వాతావరణం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏమి జరిగిందో, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయో అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్‌గా ఉన్న వ్యక్తి శ్రీధర్ బాబు వీటికి సమాధానం చెప్పాలన్నారు. మంథని నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కొత్త అభివృద్ధి పనులు జరగలేదని, తాము గతంలో ఎక్కడైతే రోడ్లు ఇతర పనులను ఆపేశామో, అవి ఇప్పటికీ అలాగే ఉన్నాయని విమర్శించారు. నియోజకవర్గంలో మాతా శిశు హాస్పిటల్ నిర్మించినా దాన్ని ఇంకా ప్రారంభించలేదని పేర్కొన్నారు. ?ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేవాడే నిజమైన నాయకుడని, కేవలం డబ్బు ఉన్నంత మాత్రాన అందరూ సేవా కార్యక్రమాలు చేయలేరని, దానికి మంచి మనసు, దయాగుణం ఉండాలని స్పష్టం చేశారు. అనేక సేవలు చేస్తూ ప్రజాధరణ పొందిన పుట్ట మధు పై ?900 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఆరోచిస్తూ బదనాం చేశారని, రెండున్నర సంవత్సరాలు అవుతోంద కదా మీరే మంత్రులు, మీదే ప్రభుత్వం కదా... విచారణ ఎందుకు జరిపించడం లేదని, మీకు ధైర్యం ఉంటే విచారణ జరిపించి ఆస్తులను బహిరంగపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ?కేసీఆర్ 10 ఏళ్ల నాయకత్వంలో రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లు, గ్రామాల అభివృద్ధి, వైద్య, విద్యా రంగాలలో దేశమే అబ్బురపడేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ?ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన ‘6 గ్యారెంటీలను’ అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు నాశనమవుతున్నాయని, ఇప్పటికే 107 మంది పిల్లలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా తెస్తున్న ‘ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్స్’ కంటే మన పాత గురుకుల పాఠశాలలే దేశంలోనే అత్యుత్తమమైనవని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గారి నాయకత్వంలో 7 నుండి 8 లక్షల మంది విద్యార్థులతో 11 వందల గురుకుల పాఠశాలలు విజయవంతంగా నడిచాయని పేర్కొన్నారు. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఎంతో లబ్ధి పొందారని గుర్తు చేశారు. ప్రభుత్వం తెస్తున్న ‘ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్స్’ విధానాన్ని తప్పుపట్టారు. 10 నెలలు గడుస్తున్నా కేవలం నిన్న మొన్ననే పునాది వేశారని, ఈ పాఠశాలలు ఎప్పటికి పూర్తవుతాయి, పిల్లలకు చదువు ఎప్పుడు చెప్తారని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం కొరకు బడ్జెట్‌ను 20 కోట్ల నుండి క్రమంగా 80 కోట్లు, 185 కోట్లు, చివరకు 200 కోట్లకు పెంచుకుంటూ పోయారని విమర్శించారు. ఈ అదనపు నిధుల వ్యయం ఎవరిని బాగు చేయడానికి అని ఆయన నిలదీశారు. మంథని నియోజకవర్గంలో వడ్ల కొనుగోలులో క్వింటాల్‌కు 8 కిలోల చొప్పున కోత విధిస్తుండటం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ నష్టానికి ఎవరు సమాధానం చెప్తారని, స్థానిక మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించారు ?కేసీఆర్ ప్రభుత్వం గతంలో నీళ్ళ, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం (రైతుబంధు) అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. రైతులకు, కౌలు రైతులకు మరియు కూలీలకు సరైన న్యాయం జరగడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి “కేసీఆర్ అప్పులు చేశారు, అందుకే మేము పనులు చేయలేకపోతున్నాం” అంటూ అబద్ధపు మాటలు చెబుతోందని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా వాస్తవాలు ఉన్నప్పటికీ వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, అబద్ధాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలపైనే ఉందని గుర్తుచేశారు



## దుద్దిళ్ల కుటుంబానికి మంత్రి పదవి వస్తే అరాచకాలే...

- పైసలతో దుద్దిళ్ల శ్రీధర్‌ను గెలువలేమని గ్రహించాలే
- 30నెలలో నన్ను బదనాం చేయడం తప్ప ఏ పని చేయలే
- తుది శ్వాస ఉన్నంత వరకు మీ కోసమే పోరాటం చేస్తా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ఎప్పుడు దుద్దిళ్ల కుటుంబానికి మంత్రి పదవి వస్తే అప్పుడు అరాచకాలు తప్ప అభివృద్ధి ఉండదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్ లో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు, సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్స్ ల శిక్షణ కార్యక్రమంలో ఆయన సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలను చూసుకోలేకపోయామని, వచ్చే ఐదేండ్లలో ప్రతి కార్యకర్తకు ఆర్తికంగా సామాజికంగా రాజకీయంగా అండగా నిలుస్తామని కేటీఆర్ ప్రతి మీటింగ్‌లో చెప్తున్నారని, ఈనాడు తాను సైతం అదే విధంగా ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్ పైసలతో గెలుస్తాడని, కానీ ఎప్పుడు డబ్బులే గెలువవని, దేశంలో ఎంతో మంది మహామహులు డబ్బులుండి కూడా ఓటమిని చవిచూశారని, గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధం బలం, పవిత్రతను ముందుగా బీఎల్ఏ ద్వారానే నియోజకవర్గ ప్రజలకు అర్థం కావాలని, ఆ దిశగానే ప్రయత్నం చేయాలన్నారు. దేశంలో డబ్బుదే గెలుపు కావచ్చు దాన్నే గెలిపిస్తరు కావచ్చు కానీ డబ్బులు తీసుకుని ప్రజాస్వామ్యానికి ఓటు వేయాలని చెప్పే నైపుణ్యత ప్రతి ఒక్కరిలో రావాలని, అది రానంత వరకు మనం గెలువలేమన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ వేలకోట్లు సంపాదిస్తడని, ఓటుకు డబ్బులు ఇస్తడే కానీ మళ్లీ మనకు కనబడడని చెప్పేంత వరకు మనం గెలువమని విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే వరకు గెలువమని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలు 420హామీలను అమలు చేయకుండా హైడ్రా తీసుకువచ్చి గ్రామస్తాయ నుంచి హైదరాబాద్ వరకు భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆయన వివరించారు. నియోజవకర్గంలో 35 నెలల కాలంలో దుద్దిళ్ల శ్రీధర్ చేసింది గుండు సున్నా అని, విద్యా వైద్య రంగాల్లో చేసిందేమి లేదని, ఏడాదిలోగా చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తానని చెప్పిన మంథని ఎమ్మెల్యే ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద వర్గాలకు కాన్పు కష్టాలు ఉండకూడదని గొప్ప ఆలోచనతో మాతా శిశు ఆస్పత్రి కట్టించి అన్ని సౌకర్యాలు కల్పిస్తే దానిలో డాక్టర్ నియమించలేని దౌర్భాగ్యపు స్థితిలో మంథని ఎమ్మెల్యే ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అబ్దాద్దాలు చెప్పడం, తనను రౌడిగా చూపిస్తూ ప్రజల ముందు దోషిగా చూపించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆనాడు 900కోట్లు సంపాదించుకున్నడని బదనాం చేసిండ్లని, ఈనాడు వాళ్లే అధికారంలో ఉన్నారని, వాళ్లదే ప్రభుత్వం ఉన్నా అక్రమ ఆస్తులకు ఆధారాలు ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తాను 35ఏండ్లుగా ప్రజాజీవితంలో ఉన్నానని, ఏనాడు అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, ఇంకా ఎన్ని రోజులు అబద్దాలతో ప్రజలను మోసం చేస్తరని, ఆదారాలు చూపించనోళ్లు గాజులు వేసుకోవాలని ఆయన సూచించారు. దొంగలు ఎన్ని అబద్దాలు చెప్పినా తాము ఎన్నికల్లో పైసలు ఇయ్యక పోయినా 72వేల ఓట్లతో మనకు అండగా నిలిచిండ్లని గుర్తించాలన్నారు. నీతిగా నిజాయితీగా ప్రజలతో జీవితం గడుపుతున్నానని, ఏ పార్టీలో పుట్టకపోయినా అన్ని పదవులు పొందానన్నారు. 32నెలలు గడిచిపోయింది ఏం చేస్తున్నారని దుద్దిళ్ల శ్రీధర్‌ను నిలదీయాలని, సంక్షేమం, అభివృద్ధి మరిచి కేవలం తనను మాత్రమే బదనాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఆనాడు పదేండ్లు అధికారంలో ఉండి ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించామని, అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేశామన్నారు. తనను అంతం చేయడానికి కుట్రలు చేస్తున్నారని, అయినా తుది శ్వాస వరకు ప్రజల కోసమే పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగ స్పష్టం చేశారు. ఎవరు పుట్ట మధును ఎక్కువ తిడితే వాళ్లకు మంచి పదవులు ఇస్తమని మంత్రి జోకర్ తమ్ముడు చెప్తున్నాడని, వాళ్ళు మంచోళ్లుగా ఉంటూ కింది స్థాయి వాళ్లతో నన్ను నా కుటుంబాన్ని తిట్టిపిస్తున్నారని ఆయన తెలిపారు. బీఎల్ఏలు బీఆర్ఎస్ పార్టీకి మంథని నియోజవకర్గానికి వెలుగులు తీసుకురావాలని ఆ దిశగా పని చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## దుష్ప్రచారాలను తిప్పికొట్టాలే.. సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జీ వీర్ల వెంకటేశ్వర్‌రావు

గతంలో బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై జరిగిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో విఫలం కావడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జీ వీర్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. ?కార్యకర్తలందరూ సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు స్పందిస్తూ క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ?త్వరలోనే ఒక యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుందని, నియోజకవర్గాల్లో వీలైనంత వరకు తామే స్వయంగా వచ్చి సభ్యత్వ నమోదును పర్యవేక్షిస్తామని తెలిపారు. ?సందేహాలు, సలహాల కోసం త్వరలోనే ఒక వాట్సాప్ గ్రూప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ?గతంలో ఈ నియోజకవర్గంలో 50,000 మంది సభ్యులు ఉండేవారని, ?ఆ సభ్యత్వం ద్వారా 75 కుటుంబాలకు ?2 లక్షల చొప్పున భీమా అందించి పార్టీ పరంగా ఆదుకున్నట్లు తెలిపారు. ?సాధారణంగా ఎక్కువ సభ్యత్వం ఉన్న చోట తక్కువ ఓట్లు వస్తుంటాయని, కానీ భావిస్తున్నారని చెప్పారు. బూత్ స్థాయి నుండి గ్రామ, మండల స్థాయి అన్నారు.

## 15ఏళ్ళకు బస్సు పునరుద్ధరణ..



జగిత్యాల ప్రతినిధి. అర్జున్ సమాచారం. జూన్ 24

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చోరవతో 15ఏళ్ల తరువాత ఆర్టీసీ బస్సు పునరుద్ధరణకు నోచుకుంది. జగిత్యాల నుంచి వెల్గటూర్ మండల కేంద్రానికి వయా గొల్లపల్లి, చిల్వకోడూర్, అబ్బాపూర్ మీదుగా వెల్గటూర్ వరకు బస్సు సర్వీసు నడిచేది. 2015లో బస్సు సర్వీసు రద్దు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తిరిగి బస్సు ప్రారంభించాలని స్థానికులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని బస్సు సౌకర్యం తిరిగి కల్పించారు.

## జూలపల్లిలో వేర్వేరుగా ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:

కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలను మంగళవారం వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పడమటి వాడ, తూర్పు వాడల్లో ఉన్న రెండు పెద్దమ్మ తల్లి దేవాలయాల్లో సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని సుమారు 300 మంది ముదిరాజ్ కులస్తులు రెండు దేవాలయాల వద్ద ప్రత్యేకంగా వేడుకలను నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రతి ఏడాది పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామస్థులు తెలిపారు. ఉదయం గ్రామంలో జోగు తిరిగి సేకరించిన బియ్యంతో బోనం సిద్ధం చేసి పెద్దమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముదిరాజ్ మహిళలు తమ ఇళ్ల నుంచి డప్పు చప్పుళ్లు, భజనల నడుమ నెత్తిపై బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా దేవాలయాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ పొనగంటి కుమార్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ అన్నారు. మంగళవారం నాగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సర్పంచ్ పొనగంటి కుమార్, ఉపసర్పంచ్ చెక్కుల శ్రీనివాసులు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఇటవేన చంద్రయ్యకు రూ.50,580, ఇటవేన సతీష్‌కు రూ.51,760 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రజలు వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు ఇటవేన శైలజ పాల్గొన్నారు.

## జగిత్యాలలో పెట్రోల్ బంక్ ప్రతిపాదనను విరమించుకోవాలి

జగిత్యాల ప్రతినిధి. అర్జున్ సమాచారం. జూన్ 24:

జగిత్యాల తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ప్రతిపాదనను విరమించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండటంపై ఆయన స్పందించారు. ఇప్పటికే తహసీల్ చౌరస్తా ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఈ నేపథ్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ సముదాయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, జగిత్యాల అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన జనాభా ప్రాతిపదికన మరో పట్టణ తహసీల్దార్ కార్యాలయం కూడా మంజూరయ్యే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకలు మరింత పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు, భద్రతా సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు పాత బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలిసిందని, అక్కడ రహదారి వెడల్పుగా ఉండటంతో వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తక్కువగా ఉంటాయన్నారు., అందువల్ల తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు విషయమై ఏవైనా ప్రతిపాదనలు ఉంటే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని నిలిపివేయాలని కలెక్టర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# బీఎల్‌వోలు సమగ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలి: తహసీల్దార్ ముస్త్యాల వాసంతి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:



కమాన్‌పూర్ మండలంలోని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఓటర్ల సమగ్ర సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్ ముస్త్యాల వాసంతి సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు, జీపీఓలు, గ్రామ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 25 నుంచి జూలై 25 వరకు ప్రత్యేక ఇంటింటి ఓటరు సర్వే--2026 నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ప్రతి బీఎల్‌వో ఇంటింటికి వెళ్లి నూతనంగా వచ్చిన ఫారాలను అందజేయడంతో పాటు, కుటుంబ సభ్యులతో వాటిని పూర్తిగా నింపించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సమగ్ర సర్వే ఆధారంగా అక్టోబర్ నెలలో నూతన ఓటరు జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే బీఎల్‌వోలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రత్యేక సర్వే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హెల్ప్‌డెస్క్ సిబ్బంది సతీష్, స్రవంతి, శ్రీనివాస్, జీపీఓలు కృష్ణ, రవీందర్, నాగరాజు, జ్యోతి, అశోక్, గ్రామ కార్యదర్శులు అల్లి రామ్మోహన్, జంజర్ల అమల, బచ్చల ప్రసాద్, సూది రెడ్డి ప్రవళిక, అమీనా బాను, రాము, సాయిశ్రీ, గుమ్మడి సదయ్య, ఝాన్సీతో పాటు బీఎల్‌వోలు బండ రజిత, గుమ్మడి శారద, లక్ష్మి, కృష్ణకుమారి, రేణుక, అమల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి: గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:





అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం మంథనిలోని రిషిత ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్సై మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏసీపీ రమేష్ మాట్లాడుతూ గతంలో గంజాయి వంటి మత్తు పదార్థాల గురించి ప్రజలకు పెద్దగా అవగాహన ఉండేదికాదని, ప్రస్తుతం అవి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి యువతను లక్ష్యంగా చేసుకుంటున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మంచి జీవనశైలికి దోహదపడతాయని తెలిపారు. సినిమాలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలకు ప్రభావితమవకుండా విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్, అలోక్ హైస్కూల్, మేరీ మెట్రిక్యులేషన్ స్కూల్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల గురుకులం విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పొందారు.

## పోలీస్ సిబ్బందికి రెయిన్‌కోట్లు అందజేసిన పోలీస్ కమిషనర్





పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వర్షాకాలంలో విధి నిర్వహణకు ఉపయోగపడే రెయిన్‌కోట్లను బుధవారం పోలీస్ కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎండనకా, వాననకా రాత్రింబవళ్లు ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రెయిన్‌కోట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కమిషనరేట్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్, మల్లేశం, రమేష్ పాల్గొన్నారు.

## బురుగుపల్లి పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం:





భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం , జూన్ 24:

బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం బుధవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాలు , ఓనమాలు దిద్దించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి (ఎంఇఓ) శ్రీనివాస్ హాజరై, చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ శ్రీమతి తిరుమల లక్ష్మణ్ , గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ఉచితంగా పలకలు, నోట్ బుక్స్, మరియు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్ట్‌టైం ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24: పెద్దపల్లి జిల్లాలోని గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న 15 పార్ట్‌టైం అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకులాల సమన్వయ అధికారి ఉటూరి శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా గురుకుల పాఠశాలలో ఉన్న పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు గురుకుల కళాశాలల్లో ఈ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పురుష అభ్యర్థులకు జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్, జూనియర్ లెక్చరర్ ఫిజిక్స్, పీజీటీ ఫిజికల్ సైన్స్, టీజీటీ ఇంగ్లీష్, టీజీటీ సోషల్, ఆర్ట్ టీచర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మహిళా అభ్యర్థులకు జూనియర్ లెక్చరర్ తెలుగు రెండు పోస్టులు, జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్, బోటనీ, జువాలజీ, ఎకనామిక్స్, పీజీటీ ఇంగ్లీష్, టీజీటీ మ్యాథ్స్, మ్యూజిక్ టీచర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఖాళీగా ఉన్నట్లు వివరించారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో పీజీ డిగ్రీతో పాటు బీఈడ్ అర్హత ఉండాలని తెలిపారు. టీజీటీ పోస్టులకు సంబంధిత డిగ్రీతో పాటు బీఈడ్ ఉండాలని పేర్కొన్నారు. ఆర్ట్ టీచర్ పోస్టుకు బీఎఫ్ఏ లేదా టీసీసీ అర్హత, మ్యూజిక్ టీచర్ పోస్టుకు ఏదైనా డిగ్రీతో పాటు క్లాసికల్ మ్యూజిక్‌లో డిప్లొమా ఉండాలని వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 29న గర్రెపెల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్టిఫికెట్ల పరిశీలన, డెమో నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. జూనియర్ లెక్చరర్లకు నెలకు రూ.23,400, పీజీటీ/టీజీటీలకు రూ.18,200, స్పెషల్ టీచర్లైన ఆర్ట్, మ్యూజిక్ టీచర్లకు రూ.14,170 వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఖాళీల సంఖ్యలో అవసరాన్ని బట్టి మార్పులు, చేర్పులు ఉండవచ్చని, తుది నిర్ణయం ఎంపిక కమిటీదేనని శ్రీనాథ్ స్పష్టం చేశారు.



PRGI NO: TGTEL/25/A5514

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక





## 'పెద్ది' నా జీవితాన్నే మార్చేసింది.. ఈ సినిమా తర్వాత నా కూతురు నన్ను ఇలా పిలుస్తోంది: రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం విజయోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ శిల్పకళావేదికలో 'మెగా బ్లాక్‌బస్టర్ ఈవెంట్'ను చిత్రబృందం అట్టహాసంగా నిర్వహించింది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు సుకుమార్, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మెగాస్టార్ రాకతో శిల్పకళావేదిక అభిమానుల నినాదాలతో మారుమోగిపోయింది. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ చరణ్ 'పెద్ది' తన జీవితంలో ఎంత ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిందో భావోద్వేగంగా వెల్లడించారు.





## అర్ధరాత్రి బర్త్‌డే సెలబ్రేషన్‌తో క్లారిటీ ఇచ్చిన త్రిష.. విజయ్‌తో రిలేషన్‌పై మళ్లీ చర్చ!

తమిళ సినీ పరిశ్రమలో గత కొంతకాలంగా ఎక్కువగా వినిపిస్తున్న పేర్లు విజయ్, త్రిష. వీరిద్దరి మధ్య స్నేహానికి మించి ప్రత్యేకమైన అనుబంధం ఉందనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఇంతకాలం కేవలం రూమర్స్‌కే పరిమితమైన ఈ వార్తలు తాజాగా మరోసారి సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. గత కొన్ని నెలలుగా విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఆయన కుటుంబ జీవితానికి సంబంధించి వచ్చిన వార్తల తర్వాత త్రిష, విజయ్ కలిసి పలుమార్లు కనిపించడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. వివిధ కార్యక్రమాల్లో ఇద్దరూ కలిసి కనిపించడం, విజయ్ కుటుంబ సభ్యులతో త్రిష సన్నిహితంగా ఉండడం, వ్యక్తిగత వేడుకల్లో పాల్గొనడం వంటి అంశాలు వీరి రిలేషన్‌పై మరింత చర్చకు దారితీశాయి.

## నా గురించి నీకు తెలియాలి

విశ్వ, ఐశ్వర్య జంటగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'నా గురించి నీకు తెలియాలి' ఇటీవల ప్రారంభమైంది. వెంకటేష్ కలివెల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని సంజన కలివెల నిర్మిస్తున్నారు. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, సంగీతానికి చాలా ప్రాధాన్యత ఉంటుందని, నేటి ట్రెండ్‌కు తగినట్లుగా రూపొందించబోతున్నామని దర్శకుడు తెలిపారు. ఈ నెలాఖరు నుంచి కోనసీమలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరుపుతామని, సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తి చేస్తామని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ధర్మేంద్ర దివి, సంగీతం: వర్ధన్, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వెంకటేష్ కలివెల.

## కృష్ణాలయం చుట్టూ తిరిగే కథ

మహేంద్రన్, అంబికా వాణి జంటగా నటించిన చిత్రం 'వసుదేవసుతం'. వైకుంఠ్ బోను దర్శకుడు. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. జూలై 10న సినిమా విడుదల కానున్నది. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఒరిస్సాలోని వాసుదేవుని ఆలయం చుట్టూ తిరిగే కథ ఇదని ట్రైలర్ చూస్తే తెలుస్తున్నది. ఆలయంలోని బ్రహ్మపదార్థం కోసం శత్రుమూకలు చేసే ప్రయత్నాలను అడ్డుకునే పాత్రలో హీరో మహేంద్రన్ కనిపించారు. 'ఆయుధం వస్తోంది.. దేవుడి అస్థిత్వాన్ని ప్రశ్నించే ఎవ్వడికీ ఈ భూమ్మీద బతికే హక్కు లేదు' అనే డైలాగ్.. ట్రైలర్ చివర్లో గరుత్మంతుడి షాట్ సినిమాపై ఆసక్తిని పెంచింది. అద్భుతమైన కంటెంట్‌తో వస్తున్న సినిమా ఇదని, ఇలాంటి సినిమాలో నటించడం నిజంగా తన అదృష్టమని హీరో మహేంద్రన్ అన్నారు. ఒరిస్సాలోని ప్రముఖ ఆలయం నేపథ్యంలో ఈ కథ రాసుకున్నట్టు దర్శకుడు వైకుంఠ్ బోను తెలిపారు. కథే ఈ చిత్రానికి ప్రాణమని, మణిశర్మ నేపథ్య సంగీతం, పాటలు సినిమాను మరో స్థాయిలో నిలబెట్టాయని ఆయన తెలిపారు.



## అసలు నిజమేమిటో?

**నటి త్రిష మరోమారు వార్తల్లో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.. తన సహచర నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో ఆమె రిలేషన్‌పై గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తూనే ఉన్నాయి. వాటికి తగ్గట్టుగానే త్రిష ప్రవర్తన కూడా ఉండేది. అయితే.. తాజాగా త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ని అన్‌ఫాలో చేసిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు విజయ్‌ని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవ్వడంలేదని, అసలు ఫాలో అయితే కదా అన్‌ఫాలో చేసేది? అంటూ మరికొందరు నెటిజన్లు పైవార్తను ఖండిస్తూ కౌంటర్ పోస్టులు పెడుతున్నారు.**

ఇదిలావుంటే.. ఈ నెల 22న విజయ్ పుట్టినరోజు జరుపుకున్నారు. తమిళనాట సినీ, రాజకీయ ప్రముఖులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపారు. కానీ త్రిష మాత్రం ఈసారి మౌనంగా ఉన్నది. ప్రతి ఏడాది విజయ్ పుట్టిన రోజున తప్పకుండా శుభాకాంక్షలు తెలిపే త్రిష ఈ ఏడాది మౌనంగా ఉండటం, ఇన్‌స్టాలో ప్రతి పుట్టిన రోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను పంచుకునే త్రిష ఈసారి అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం.. ఈ కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారనే ప్రచారం తమిళనాట వినిపిస్తున్నది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ కొందరు నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గు తేలాలంటే, త్రిషనే ఈ విషయంపై స్పందించాలి.





# ప్రజా హామీలు నెరవేర్చడంలో పాలకులు విఫలం : బాపు నాయక్!

అర్జున్ సమాచారం జూన్ 24
మంచిర్యాల ప్రతినిధి:




ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాపు నాయక్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలు నేటికీ నెరవేరకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజల హక్కుల సాధన కోసం ప్రతి స్థాయిలో పోరాడుతామని బాపు నాయక్ అన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్




మంచిర్యాల, జూన్ 24 (ప్రతినిధి):

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని మంచిర్యాల మున్సిపాలిటీ 3వ డివిజన్ కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ పేర్కొన్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి లభించిన అమూల్యమైన హక్కు అని అన్నారు. ఓటరు జాబితాలో తమ పేర్లు సక్రమంగా నమోదయ్యాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు లేకపోవడం, వివరాల్లో పొరపాట్లు ఉండడం వంటి సమస్యలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఓటు హక్కు కోల్పోవడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిపైనా ప్రభావం పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని కోల్పోవడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు కూడా దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను ఒకసారి పరిశీలించుకోవాలని కార్పొరేటర్ పత్తి ప్రకృతి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకుంటూ ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని కోరారు.

# శంకేశిపల్లెలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24

రామగిరి మండలం బుధవారంపేట గ్రామపంచాయతీ పరిధిలోని శంకేశిపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చన్న పటేల్ ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు తగ్గి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ, ఏఎంసీ డైరెక్టర్ ఆరేల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, బావు స్వరూప్ కత్తెరసాల, మరుకు చంద్రశేఖర్, శీలం హర్షిత రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి చొప్పరి రాకేష్, కారోబార్ సతీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లాలపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం లాలపల్లి గౌడ సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ విజయరమణ రావును శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పత్తి వెంకటేష్ ఎన్నిక.





అర్జున్ సమాచారం జూన్ 24 మంచిర్యాల ప్రతినిధి:

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వస్త్ర వ్యాపారుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే "మంచిర్యాల క్లాత్, మర్చంట్ వ్యాపార సంఘం" నూతన ఉపాధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ పత్తి గట్టయ్య హోల్ సేల్ క్లాత్ మర్చంట్ షాప్ యజమాని పత్తి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న సంఘం ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు, తోటి వస్త్ర వ్యాపార ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు పత్తి వెంకటేష్‌కు శాలువా కప్పి, పూలమాలలతో అత్యంత ఘనంగా సన్మానించారు. పట్టణంలోని క్లాత్ మర్చంట్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి నా వంతు భాద్యతగా కష్ట పడుతానని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపార ప్రముఖులు, సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని సందడి చేశారు.

# వల్లంకుంటలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24

ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం వల్లంకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కవ్వాల మంజుల--సంపత్, గడ్డం రవళి--ప్రేమ్ కుమార్‌ల ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన అయిత ప్రకాష్ రెడ్డి, ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్, వార్డు సభ్యురాలు సరస్వతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం పోచయ్య, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యురాలు నారా కల్పన, యువ నాయకులు రాజు, అనిల్, ప్రణయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ సమీపంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24




మంథని పట్టణంలోని బొక్కల వాగు కట్టపై ఉన్న ఓపెన్ జిమ్ సమీపంలోని కల్వర్టు కృంగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం కూరగాయల మార్కెట్‌ను తాత్కాలికంగా బొక్కల వాగు కట్టపై ఏర్పాటు చేయడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. బోయిన్‌పేటకు వెళ్లే ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్వర్టు ఇటీవలే నిర్మించినప్పటికీ ఇప్పటికే కృంగిపోవడం నిర్మాణ పనుల నాణ్యతపై అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్మాణ ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సైనిక దళాల్లో చేరాలన్న కల చెదిరింది.. యువకుడి విషాద మరణం!

అర్జున్ సమాచారం జూన్ 24 మంచిర్యాల ప్రతినిధి:



సైనిక దళాల్లో చేరి దేశసేవ చేయాలన్న ఆశ నెరవేరకపోవడంతో మనస్తాపానికి గురైన యువకుడు విషపదార్థం సేవించి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన నికుడ శివకుమార్ (తండ్రి మల్లయ్య) సైనిక దళాల్లో చేరాలనే లక్ష్యంతో చాలాకాలంగా సన్నద్ధమవుతూ వచ్చాడు. ఇటీవల జరిగిన ఎంపిక ప్రక్రియలో నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించలేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో శివకుమార్ విషపదార్థం కలిపిన పాయసం తీసుకున్నాడు. విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన సుద్దాల గ్రామంలో విషాద ఛాయలు నింపింది. దేశసేవ చేయాలన్న యువకుడి ఆశ అర్ధాంతరంగా ముగియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన దంపతులు:



అర్జున్ సమాచారం జూన్ 23 మంచిర్యాల ప్రతినిధి:

వేలాల, జూన్ 24: వేలాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం--2లో చిన్నారులకు పలకలు, బలపాలు, పాఠశాల సంచులను చకిలం రమేష్--సంధ్య దంపతులు ఉచితంగా పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డేగ స్వప్న, నగేష్ పటేల్, ఉప సర్పంచ్ రాజలింగు పాల్గొని దంపతుల సేవాభావాన్ని అభినందించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నిర్మల, ఆయా శోభ సమక్షంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యకు ప్రోత్సాహం అందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24:



రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన ఉగ్గే భూమక్క--కొమరయ్య దంపతుల కనిష్ఠ కుమారుడు ప్రశాంత్ వివాహం దేవికతో సింగరేణి కమిటీ హాల్, 8 ఇంక్లైన్ కాలనీలో ఘనంగా జరిగింది. వివాహ వేడుకకు హాజరైన పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి, రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నామని కొమురయ్య, సంగె మొండి, మచ్చ రత్నాకర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుల కార్యక్రమం ఘనంగా నిర్వహింపు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 24: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని ఎస్సీ కాలనీలో 'ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుల' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల వద్ద ముగ్గులు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఇనుముల పద్మ, తూటి రఫీ రజిత (తాజా మాజీ సర్పంచ్), నూనెటి కృష్ణ (సర్పంచ్ కంటెస్టెడ్ అభ్యర్థి), అమ్ము వెంకట్ స్వామి, దేవేందర్, మేదరి నవీన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.